

# హింస

యామిని

రెమ్మ చివర ఒదురు ఉందుకుంటూ నింగి లోకి తొంగి చూస్తూంది గులాబి. తుమ్మెద ఒకటి తియ్యని ధ్వనిచేస్తూ దాని గులాబి పూవు చుట్టూ మూగుతోర్చి [illegible] దాని మీద వాలింది. [illegible] రేకులు కొంచెం విచ్చుకున్నాయి. తుమ్మెద [illegible] క్రిందికి వచ్చి కొంతసేపు తిరిగింది. తుమ్మెద ఎగిరిపోయింది. రెమ్మ ఊగిసలాడుతూంటే గులాబి . ఊగిపోతున్నట్టుగా ఒక రేకు రాల్చింది.

గాలితో వూగుతూన్న గులాబి వైపు పార్వతి అలాగే చూస్తూ ఉండిపోయింది. ఆమె కళ్ళు గతంలో జరిగినటువంటి దృశ్యాలు ఎన్నో చూశాయేమో! కాని ఆమెమనస్తత్వం గుర్తు లేదు. కారణం అది ఎప్పుడూ ఆమె మనస్సువరకూ పోలేదు. ఇప్పటివరకూ ఆమె ఎప్పుడూ ఒకటి స్వభావం ఉన్నటువంటి దానిగాని, ఈ విధమైన ఆవిధంగా మనసుతో అనుభూతి కలుగుతుందనిగాని ఆలోచించ [illegible] లేదు. [illegible]

కాలంవైపుకు ఇదివరకెప్పుడూ వెనుదిరిగి చూడడానికి ప్రయత్నించలేదు. రాబోయే రోజు గురించి వూహించడానికీ ప్రయత్నించ లేదు. అందుకనే ప్రకృతిలో జరిగే సంఘట నలు మానవ జీవితంలో ఎన్నిటినో పోలి ఉన్నా ఆమె మనస్సు గుర్తించలేదు.

కాని ఈరోజు ఆ దృశ్యం చూసిన వెంటనే పార్వతికి రాజశేఖరం డైరీలో వ్రాసుకున్న మాటలు గుర్తుకు వస్తున్నాయి.

"మానవుని జీవిత ప్రమాణం అత్యల్పం. ఎన్నో కలలుగని ఎన్నిటినో అందుకోవాలని. ఎంతో ఆశతో ప్రయత్నిస్తాడు. అందకపోతే ఆ దుఃఖం ఆనాటితో సరి. కాని అందినట్లని పించి, రోజా కంటికి కనిపించి, మురి పించి, దూరంగా జరిగి హింసించే ఆ సౌంద ర్యం వేయి నరకాల పెట్టు. వద్దు. ఆ అను భవం పగవాడికైనా వద్దు."

పదిహేను సంవత్సరాలనుంచి రాజశేఖరం మనస్సును దావానలంలా దహించి వేసిన ఆరని చిచ్చును ఈరోజు పార్వతి గుర్తించింది. మెడలో గొలుసులోని పెట్టుంకట్టి పెడితే ఎలుక తన కన్నంలోకి ఈడ్చుకుంది. అది ముందు కనబడక పార్వతి పెట్టెలన్నీ వెదు కుతూ రాజశేఖరం పాత పెట్టెలో పేర్చిన డైరీలు చూసింది. డైరీలలో తన పేరు చూసి కొంత చదివి, విస్మృతభాగంతావే ఆక్రమించిన కారణంగా చివరివరకూ చదవ కుండా ఉండలేకపోయింది. ఆమె మనస్సులో కూడా ఆ చిచ్చు రగిలింది. మొదటిసారిగా ఆమె వెనుదిరిగి చూసింది గతంలోకి. రాజ శేఖరం, ఛాయల్లోలేని ఆ పది రోజులు అతి అంతకంటే ఆమె మనస్సును దహించి వేస్తూంది. రాజశేఖరం వెన్నలాంటి మన స్సును ఆమె దారుణంగా హింసించిన సన్ని వేశాలన్నింటికి ప్రతిబింబాలు అతని డైరీలో స్పష్టంగా కనబడుతున్నాయి. ఆ డైరీలో ప్రతి పేజీ ఆమె వైపు అసహ్యంగా చూస్తు న్నది. అతనెక్కడో ఒక్క పేజీలో వ్రాసు కున్న మాటలు అన్ని పేజీల్లోనూ ప్రతి ధ్వనిస్తున్నాయి. "అందమైన శిల్పం మన హృదయ భావావేగానికి అనుగుణంగా ప్రతి బింబించకపోయినా దానికి అడ్డు చెప్పదు. కాని మనసులేని స్త్రీ అన్ని విధాలా ఆ శిల్పం కంటే అసహ్యమైనదైనా తిరస్కారం

